A1TV NEWS
నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 154 మంగళవారం 02 జనవరి 2023 పేజీలు 4. వేల :4 /

# 21వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

## సాంస్కృతిక కార్యక్రమాలతో నిరసనలు



విజయవాడ,జనవరి1 :
అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిరసనలు తెలిపారు. సిఎం జగన్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పలు రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేసారు. పలు జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య వాగ్వివాదం నెలకొంది. కొన్ని చోట్ల అరెస్టులు కూడా జరిగాయి. విజయవాడలో ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీ లు మ్యూజికల్ చైర్స్ ఆడి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు నూతన సంవత్సరం అని చూడకుండా అంగన్వాడిలు సమ్మె శిబిరానికి చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు ఎఐటియుసి నాయకులు మాట్లాడారు. రెండు రోజులలో ప్రభుత్వం అంగన్వాడి సమస్యలపై స్పందించకుంటే కలెక్టరేట్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గత 20 రోజులుగా అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలు రోడ్లపై సమ్మెలు చేస్తుంటే కళ్ళులేని కబోది లాగా చెవులు లేని చెవిటివాడి లాగా నోరు ఉండి మాట్లాడలేని మూగవాడిలాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల వైపు చూసి ఈ నూతన సంవత్సరంలో సరైన నిర్ణయం తీసుకుని అంగన్వాడీల సమస్యపై స్పందిస్తే భవిష్యత్తు ఉంటుందని లేదంటే రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలు చేసే పోరాటాలకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 మంది అంగన్వాడీలు క్రిస్టమస్ పండగ నూతన సంవత్సర వేడుకలు చేసుకోకుండా ఇంట్లో కుటుంబాలను వదులుకొని పిల్లలను భర్తలను వదులుకొని రోడ్లపై అనేక రూపాలలో ఆందోళన చేస్తూ ప్రభుత్వం నిర్బంధకాండను గత 20 రోజులుగా ఎదుర్కొంటూ ఉద్యమం సాగిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటం ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అనేక రూపాలలో తమ మద్దతును తెలియజేస్తున్న కార్మిక సంఘాలు పార్టీలు ఉద్యోగ సంఘాలు లాయర్స్ అసోసియేషన్ లు ముందుకు వచ్చి అంగన్వాడీల సమ్మె కు మద్దతు తెలుపుతున్నారు. అధికార పార్టీ శాసనసభ్యులు గాని పార్లమెంటు సభ్యులు గాని స్థానిక కార్పొరేటర్లు గాని మహిళల గోడు పట్టడం లేదా వినిపించడం లేదా అని వారు ప్రశ్నించారు కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని అంగన్వాడీలు న్యాయం గా కోరుతున్న కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని గ్రాడ్యుటి 5 లక్షల ఇవ్వాలని టిఎ డిఎ బకాయి బిల్లులు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాయకులు తెలిపారు .



# తాడేపల్లిలో న్యూ ఇయర్ వేడుకలు

## -సిఎం జగన్‌ను ఆశీర్వదించిన పండితులు

అమావతి,జనవరి1 :
ఏపీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక, న్యూ ఇయర్ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సీఎస్ జవహర్ రెడ్డి కేక్ కట్ చేయించారు. ఈ క్రమంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. నూతన సంవత్సరం సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌ను టీటీడీ వేదపండితులు, దుర్గగుడి వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌కు స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు, టీటీడీ క్యాలెండర్, డైరీలను టీటీడీ అర్చకులు అందించారు. ఇక, దుర్గ గుడి వేదపండితులు అమ్మవారి చిత్రపటం, క్యాలెండర్, ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లు తక్కువ ఖర్చుతో పూర్తవుతాయి

## –: సీఎం రేవంత్ రెడ్డి

కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లు తక్కువ ఖర్చుతోనే పూర్తవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని స్పష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మెట్రో మార్గాన్ని తగ్గిస్తామని తెలిపారు. బీహెచ్‌ఈఎల్ నుంచి విమానాశ్రయానికి 32 కిలో మీటర్ల దూరం ఉంటుందని... ఈ క్రమంలో ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రాపురం వరకు మెట్రోను పొడిగిస్తామన్నారు.మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామని తెలిపారు. గచ్చిబౌలి నుంచి మెట్రోలో విమానాశ్రయానికి వెళ్లే వారు దాదాపు ఉండరని పేర్కొన్నారు. నాగోల్ నుంచి ఎల్బీ నగర్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద విమానాశ్రయానికి వెళ్లే మెట్రో మార్గానికి లింక్ చేస్తామన్నారు. ఫార్మా సిటీని రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లుగా మారుస్తామన్నారు. కొత్తగా



ప్రతిపాదించే మెట్రో లైన్లను తక్కువ ఖర్చుతో పూర్తి చేస్తామన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు


విజయవాడ,జనవరి1
భారత అంతరిక్ష సంస్థ ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రోకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. తాజాగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. కాగా, పీఎస్ఎల్వీ–సీ58పై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందించారు. ఈ సందర్భంగా రాకెట్ విజయవంతంగా ప్రయోగించినందుకు అభినందనలు చెప్పారు. అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్‌ను అధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహాన్ని కలిగి ఉన్న రెండవ దేశంగా భారతదేశం అవతరించడంపై హర్షం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో భారతదేశ పతాకాన్ని ఎగుర వేసిందన్నారు. పీఎస్ఎల్వీ–సీ58 విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో మరో శిఖరం చేరింది. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని అని ఆకాంక్షించారు.



# జపాన్‌లో తీవ్ర భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.6గా నమోదు
- సునామీ హెచ్చరికలు జారీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

టోక్యో,జనవరి1 :
నూతన సంవత్సరం 2024 మొదటి రోజున జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6 నమోదయింది. సోమవారం ఉత్తర మధ్య జపాన్‌లో సంభవించినట్టుగా అంతర్జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి. పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా బలమైన భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించాయి. నీగాటా, టొయామా పరిధిలోని తీర ప్రాంతాల్లో సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ ఇషికావా హెచ్చరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4:10 గంటల సమయంలో ఈ తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో జపాన్ పశ్చిమ తీర ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. హై స్పీడ్ ట్రైన్లను జపాన్ ప్రభుత్వం నిలిపి వేసింది. తీవ్ర భూకంపం నేపథ్యంలో అణు విద్యుత్ ప్లాంట్లలో తనిఖీలు చేయనున్నామని హకురికి ఎలక్ట్రిక్ పవర్ తెలిపింది. సునామీ హెచ్చరికల నేపథ్యంలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని వాతావరణ సంస్థ 'ఇషికావా' అప్రమత్తం చేసింది. ప్రజలు వీలైనంత త్వరగా ఎత్తైన ప్రాంతం లేదా సమీపంలోని భవనాలపైకి ఎక్కాలని కోరింది. వాజిమా సిటీ తీరంలో అలలు ఒక మీటర్ కంటే ఎక్కువ ఎత్తులో ఎగసిపడినట్టు స్థానిక మీడియా 'ఎన్‌హెచ్‌కే టీవీ' పేర్కొంది. కాగా ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం అందాల్సి ఉంది. 2011లో జపాన్‌లో భారీ భూకంపంతో సునామీ వచ్చింది. అనేక పట్టణాలుగా దెబ్బతిన్నాయి. ఫుకుషిమా అణు కేంద్రం కూడా దెబ్బతిన్న విషయం తెలిసిందే. న్యూఇయర్ సెలబ్రేషన్స్ లో ఉన్న జపాన్ దేశానికి షాక్.. అత్యంత భారీ భూ కంపం వచ్చింది. రిక్టర్ స్కేల్ పై 7.5 తీవ్రతగా నమోదైంది. కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పే సమయంలో.. తెల్లవారుతూనే జపాన్ ప్రజలు బ్యాడ్ న్యూస్ విన్నారు. ఇషికావా కేంద్రంగా ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ వాతావరణ శాఖ ప్రకటించింది. నీగాటా, టొయామా, యమగటా, ఫుకుమా, హ్యోగో, ప్రిఫెక్చర్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు ఇవ్వటంతోపాటు.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదే విధంగా అలలు 5 మీటర్ల కంటే ఎత్తులో ఎగసిపడే అవకాశాలు ఉన్నాయని.. ప్రజలు అందరూ సముద్రం నుంచి దూరంగా వెళ్లాలని సూచించింది. గతంలో సునామీలు విరుచుకుపడినప్పుడు కూడా 7.5 తీవ్రతతలోనే భూకంపాలు వచ్చాయి. దీంతో జపాన్ దేశం వణికిపోతుంది. భూకంపం సముద్రంలో రావటంతో.. సునామీ వల్ల ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అనే భయం వెంటాడుతుంది.సునామీ అలలు తీరానికి రావటానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు అధికారులు. ఈలోపు తీర ప్రాంత ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.న్యూఇయర్ వేడుకలు చాలా వరకు సముద్ర తీరాల్లో ఏర్పాటు చేశారు. జనం కూడా ఎక్కువగా ఆయా ప్రాంతాలకు తరలి వచ్చారు. ఈ క్రమంలోనే అధికారులు అప్రమత్తం అయ్యారు.





## జనవరి 3 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం ఏఐటియుసి పిలుపు .

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01:
నంద్యాల జిల్లా సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య హాజరు కావడం జరిగినది సుంకయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం కొరకై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనవరి 3న జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం చానా అన్యాయం చేస్తుందని వారి సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పరిష్కార మార్గం అయ్యేంతవరకు కార్మికుల సమ్మెలో ఉంటారని వారి కోరికలు న్యాయమైనవని అవి సాధించేంతవరకు ఏఐటీయూసీ పోరాటంలో ఉంటుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ మున్సిపల్ సంగం అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ సహాయ కార్యదర్శి శివ రాముడు ఉపాధ్యక్షుడు మస్తాన్ ఆత్మకూరు సిపిఐ నాయకులు ప్రతాప్ బనగానపల్లె ఏఐటిసి అధ్యక్ష కార్యదర్శులు రవి కుళాయి స్వామి సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత మొక్కల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01:
నంద్యాల జిల్లాలోని వినూత్న రీతిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మొక్కల పంపిణీ విజయవంతం నంద్యాల జిల్లాలోని మొట్టమొదటిసారిగా పులతో, బొకెలతో కాకుండా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకుందామని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అధికారుల ద్వారా పిలుపునిచ్చిన విషయం తెలిసిందే దానికి అనుగుణంగా బొమ్మల సత్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి ఒక స్టాల్ ను ఏర్పాటు చేసి రెడ్ క్రాస్ యాప్ డౌన్లోడ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి విలువైన మొక్కలను,మాస్కులను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని రేడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ మొక్కల పంపిణీ కార్యక్రమం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ బి పుల్లయ్య ప్రారంభించగా దాదాపు 300 మందికి పైగా మొక్కలను,మాస్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కి ఎస్పీ కి జాయింట్ కలెక్టర్ గారికి ఎంపీ ఎమ్మెల్యేలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొక్కలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య గారు, రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తెలకపల్లి చైతన్య, డిఎఫ్ఓ రాజు నాయక్, సీనియర్ రెడ్ క్రాస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు మద్దిలేటి, నూర్ భాషా ఆంజనేయులు, సోహెల్, ప్యాట్రన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీలకు, పారిశుద్ధ కార్మికులకు అండగా నిలిచిన 19 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి శ్రీరాములు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01:
సోమవారం 19వ వార్డు పోన్నాపురం గ్రామంలో 2024 నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే 22 మంది వాలంటీర్లకు అలాగే 13 మంది పారిశుధ్య కార్మికులకు మనం ఇంతకుముందు చెప్పిన విధంగా రెండు నెలల అది ఒక్కొక్కరికి 2000/- రూపాయలు చొప్పున నా సొంత నిధులతో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పివి శ్రీరాములు సోమవారం ఇవ్వడం జరిగినది.పొన్నాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీరాములు మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి పారిశుద్ధ కార్మికులకు మరియు వార్డు వాలంటీర్లకు మా సొంత నిధులతో ఒక్కొక్కరికి 2000 రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని వారు ప్రతి రోజు మా వార్డులో కష్టపడి ప్రజలందరికీ సంక్షేమ పథకాలతో పాటు వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు వారి కష్టాన్ని గుర్తించి నేను సంపాదిస్తున్న వాటిలో కొంతవరకైనా సాయం అందించాలనుకున్న అదేవిధంగా మా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మా వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఏ నాయకుడు చేయని విధంగా మా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పోన్నాపురం గ్రామాన్ని అభివృద్ధి చేసినందుకు వారికి మా వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.





## పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన తాటికొండ బుగ్గ రాముడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి01: నంద్యాల రూరల్ అబండం తండా కేసీ కెనాల్ కట్టమీద ఉన్న జిప్సీ మినిస్ట్రీస్ చర్చి నందు సీనియర్ టిడిపి నాయకులు వైయస్సార్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాడికొండ బుగ్గ రాముడు వృద్ధులకు పేద మహిళలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తన వంతు సహాయంగా చీరలు పంపిణీ చేశారు అలాగే నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గారైన జిప్సీ మినిస్ట్రీస్ ఏరియా లీడర్ పెద్ద స్వాముల నాయక్ తాడికొండ మహేష్ బాబు ఏసన్న బాలా నాయక్ జీవన్ బాబు తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాటసానికి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 01:
నూతన సంవత్సరం సందర్భంగా మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని,యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డిని వారి నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పాణ్యం నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు.

## ఎమ్మెల్యే శిల్పా రవికి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు ప్రజలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01:
ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా గజమాలతో శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులునంద్యాల నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి గజ మాలలతో అలాగే కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త సంవత్సరం నాడు వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక.




ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 01:
మహా నందికి చెందిన నాయకులు సోమవారం ఆత్మకూరు లోని టీడీపీ కార్యాలయం లో శ్రీశైలం టీడీపీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలం లోని గోపవరం కు చెందిన మహానంది గ్రామ టీడీపీ ఇన్చార్జి గని చిన్నరంగ స్వామి ఆధ్వర్యం లో టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు .మహానంది కి చెందిన కుంచపు రవి.సురే శ్రీనివాసులు రాయల్ తో పాటు సుబ్బరాయుడు. లక్ష్మీనారాయణ లను మాజీ ఎమ్మెల్యే బుడ్డా టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నివాసంలో శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.








ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01:
నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ ఇన్చార్జి చైర్మన్ మరియు మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌ మన్ నివాసంలో డాక్టర్ నౌమన్ కు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రజలు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## గోకుల్ కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రజలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి01: నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతన సంవత్సర నాడు వైఎస్ఆర్సిపి కార్యాలయాన్ని ప్రారంభించిన నంద్యాల జడ్పిటిసి మెంబర్ గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి కి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వహీద్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01: టిడిపి సీనియర్ నాయకులు వాయిదనుకు జిల్లా మైనార్టీ నాయకులు నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి ఇంట నూతన సంవత్సర సంబరాలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి01:
నూతన సంవత్సరం శుభ సందర్భంగా భూమా నివాసం అభిమానులతో కిక్కిరిసి పోయింది.. జై భూమా అంటు నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్న కార్యకర్తలు,అభిమానులునూతన సంవత్సర సందర్భంగా నంద్యాల నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి నివాసంలో.. ఆయనను కలిసి పూలమాలలు,పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరియు పెద్ద ఎత్తున యువత,భూమా అభిమానులు,ప్రజలు.

## మలికిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి01:
నూతన సంవత్సరం సందర్భంగా బొమ్మలసత్రం కార్యాలయం నందు వై.యస్.ర్.సీ.పి కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి భారీగా తరలివచ్చిన అభిమానులు నాయకులు కార్యకర్తలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక
మంగళవారం 02 జనవరి 2023

# నన్ను టచ్ చేసి చూడు మరో

# భూమా నాగిరెడ్డిని చూస్తావు.!!

## -శిల్పాకు మాస్ వార్నింగ్ ఇచ్చిన టిడిపి నాయకులు సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డి.



**-భూమా నాగిరెడ్డి ప్రచారం చేస్తుంటే వీధులు పట్టుకొని తిరిగింది గుర్తు లేదా శిల్పా?**

**-కర్నూల్ లో కొట్టించుకున్న దెబ్బ గుర్తుకు రావడం లేదా శిల్పా?**

**-ఫ్యాక్షన్ ఎప్పుడైనా చూసావా శిల్పా? -నీకు తన్నులు తినడం తప్పా ఏమి తెలుసు.**

**-రాజకీయ ఆట మొదలు పెడదాం...సై అంటే సై. -మైనార్టీలను పాకిస్తాన్ తో పోల్చి మత ఘర్షణలకు చిచ్చు పెట్టడానికి నా?**

**-మైనార్టీలు ఒక్కటైతే నిన్ను తరిమి కొడతారు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 31:

నంద్యాలలో మొన్న జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మైనార్టీలపై చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారం లేపుతుందో అర్థం కాని పరిస్థితి.

రాజకీయ ఆట మొదలైంది ఇండియా, పాకిస్థాన్ ఆట మొదలైంది అంటూ మైనార్టీలను కించపరిచే విధంగా మాట్లాడడంతో మైనార్టీలు శిల్పా కుటుంభం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల తెలుగుదేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ,మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్,సీనియర్ న్యాయవాది తులసి రెడ్డి,ఎన్.ఎం.డి.ఫిరోజ్,మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బారాయుడు,గోగి శెట్టి నరసింహారావు పాత్రికేయుల సమావేశంలో శిల్పా కుటుంబంపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ... సామాజిక సాధికారిక బస్సు యాత్రలో మైనార్టీలను ఉద్దేశించి నంద్యాల,ఆత్మకూరు మైనార్టీలను ఇండియా, పాకిస్థాన్ తో పోల్చి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి చిచ్చుపెట్టఢానికి ప్రయతిస్తున్నారని అన్నారు.మైనార్టీలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తన్ని తరిమిగొడతారని హెచ్చరించారు.నన్ను టచ్ చేసి చూడు మరో భూమా నాగిరెడ్డి నీ చూస్తావు అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఫ్యాక్షన్ ఎప్పుడైనా చూసావా? నీకు తన్నులు తినడం తప్పా ఏమి తెలుసు అన్నారు.కర్నూల్ లో కొట్టించుకున్న దెబ్బ ఇంకా మరచిపోలేదా అని ఎద్దేవా చేశారు.నంద్యాలలో భూమా నాగిరెడ్డి ప్రచారం చేస్తుంటే వీధులు పట్టుకొని తిరిగిన రోజులు ఒకసారి గుర్తు చేసుకో బిడ్డాఅనిహెచ్చరించారు.నంద్యాల లో ఒక ముసలి గుంట నక్క తిరుగుతూ కొడుకు గెలుపుకోసం అందరి కాళ్ళు పట్టుకోవడం తప్పా అన్ని చేస్తున్నారనిఆరోపించారు.గతంలో ఖండే శ్యామ్ సుందర్ లాల్ నాకు రెండు వార్డుల ఇస్తే గెలిపిస్తానని చెప్పినా ఇవ్వకపోగాస్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వైసిపి అభ్యర్టీని భారీ మెజార్టీ తో ఓడించి రాష్ట్రలో చరిత్ర సృష్టించారని అన్నారు.సలీం నగర్ లో శిల్పా రవి పర్యటిస్తూ ఆర్య వైశ్యులు ఎలా గెలుస్తారో చూస్తాం అని సవాలు విసిరిన విషయం మరోసారి గుర్తుచేశారు.సవాల్ విసిరిన వారి తండ్రి శిల్పా ఇటీవల 12వ వార్డు కౌన్సిలర్ శ్యామ్ సుందర్లాల్,బిందెల సుదర్శనం వద్దకు వెళ్ళి నా కొడుకును మరోసారి గెలిపించండి అంటూ వేడుకోవడం సిగ్గుచేటు అన్నారు. కళ్ళకు గంతలు కట్టుకొని దృతరాష్ట్ర పాత్ర పోషిస్తూ గుంట నక్క తెలివి తేటలు ప్రదర్శిస్తే ప్రజలు మీరు చేసే వేషాలు అన్ని గమనిస్తున్నారన్నారు.20 సంవత్సరాలుగా మున్సిపాలిటీని హస్తగతం చేసుకుని నెలకు కోటిరూ" సంపాదిస్తున్నారని ఆరోపించారు.నీ వెంట వుంటే మంచివాళు ,,లేకుంటే చెడ్డవాలుగా చిత్రీకరిస్తావా? నోరు అదుపులో పెట్టుకో నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మరో భూమా నాగిరెడ్డి నీ నాలో చూస్తావు జాగ్రత్త తట్టుకోలేవు. అన్నింటికీ సిద్దం అయ్యే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టాను. సై,అంటే సై టైం నువ్వు చెప్పిన సరే, నన్ను చెప్పమనే సరే, ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే, నేనురెడీ నువ్వు రెడీనా? అంటూ హెచ్చరించారు.సంస్కార హీనుడులా మాట్లాడి మత కల్లోలాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహానికి తట్టుకోలేవు అన్నారు.మైనార్టీలు,హరిజనులపై రౌడీ షీట్స్ పెట్టించింది నువ్వు కాదా?,పోలీస్ అధికారుల పై వత్తిడి తెచ్చింది నువ్వుకాదా? అని ప్రశ్నించారు.ప్రశాంతంగా జీవిస్తున్న నంద్యాల ప్రజలకు సమాచారం ఏమి ఇస్తున్నావు,ఫ్యాక్షన్ తీసుకొస్తావా? అని అన్నారు.నంద్యాలలో ఇండియా పాకిస్తాన్ ఫీలింగ్ తీసుకొస్తే ఇక జరిగేది యుద్ధమే అన్నారు. ముసలి ముప్పున ఒక మూలన కూర్చో కుండా డబ్బు ఉందనే అహంకారంతో నోరు అదుపు లేకుండా మాట్లాడితే అన్నీ తెగించి వున్నాను సై,అంటే సై కాచుకో అని సవాల్ విసిరారు. అదేవిధంగా నంద్యాలలో శకుని పాత్ర పోషిస్తూ,హైవే వస్తుందని ముందుగానే తెలుసుకొని తక్కువ ధరకు పొలాలు కొని గుంటనక్కలా వ్యాపారం చేసే సంస్కృతి నిదన్నారు. మరోసారి అనవసరంగా మాట్లాడితే ఒళ్ళు జాగ్రత్త అంటూ తండ్రి కొడుకులకు ఘాటుగా హెచ్చరించారు. మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బారాయుడు మాట్లాడుతూ... శిల్పా కుటుంబాన్ని ఒడించాలంటే మగాళ్లు కావాలా,మి వద్ద వున్నప్పుడు మగాళ్లు కాదా,పాపం పండి మాట్లాడుతున్నావు,ప్రజలు బుద్ధిచేపుతారు అన్నారు.పినాక పాని నీ, గంగి శెట్టి శ్రీధర్ భార్య ను ఓడించింది మీరు కాదా అని ప్రశ్నించారు.?సుధాకర్ రెడ్డి బార్య ను గెలిపించి సుధాకర్ రెడ్డి కి మున్సిపల్ పెత్తనం ఇవ్వలేదా?రాజగోపాల్ రెడ్డి బార్య కు చైర్మెన్ పదవి దక్కకుండా మైనార్టీ కి వచ్చేవిధంగా చేసింది నీవు కాదా అన్నారు.?డబ్బు మి వద్దనే కాదు మా వద్ద వున్నాయి చెడుగుడు ఆడుతాం కాసుకో అని హెచ్చరించారు. టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మీరు చేసిన సాధికార బస్సు యాత్ర ద్వారా గాంధీ చౌక్ సెంటర్ లోని వ్యాపారులకు కోటి నష్టం వాటిల్లింది.బస్సు యాత్ర అట్టర్ ప్లాప్ అయితే సక్సెస్ అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.చంద్ర బాబు సభకు అనుమతి ఇవ్వలేదు మరి వైసిపి కి అనుమతి ఎలా ఇచ్చారో పోలీసువారు చెప్పాలన్నారు.శిల్పా రవి గ్రాఫ్ పడిపోవడంతో నాలుగేళ్లు రాని శిల్పా మోహన్ రెడ్డి తన కొడుకు గెలుపుకోసం అందరి వద్దకు వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారన్నారు. ఈ సండే ఎమ్మెల్యే వద్దని ప్రజలు భావిస్తున్నారన్నారు.మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగుల వివరాలు లో పెద్ద గోల్ మాల్ వ్యవహారమని ఆరోపించారు. టిడిపి కౌన్సిలర్లను మున్సిపల్ సాక్షిగా గొర్రెలు,పశువులు అని సంబోధించడం వారికే చెల్లుబాటు అయిందన్నారు.కేబుల్ వ్యవహారంలో శిల్పా రవి మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి స్థాయి గురించి మాట్లాడి తర్వాత మళ్లీ శిల్పా మోహన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి దగ్గరికి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు.? టెక్కే మార్కెట్ యార్డులో తక్కువ ధరకు దుకాణాలు తీసుకొని రైతుల కడుపులు కొట్టారని ఆరోపించారు. ఇటీవల మార్కెట్ లో వేసిన షెడ్డు కోటి అవుతుందా?ఒకొక్క పార్క్ కు 50 లక్షలు అవుతుందా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు.సొంత ఊరు పేరు సోముల ఏ జిల్లాలో వుందో తెలియని వారు ఎమ్మెల్యే కావడం దురదృష్టం అన్నారు.మత కల్లోలాలు సృష్టించాలని చూస్తే భారీ మూల్యం తప్పదన్నారు.మల్లెల రాజశేఖర మాట్లాడుతూ వైసిపి నాయకులకు సామాజిక సాధికారిక అంటే అర్థం తెలుసుకోవాలని ప్రశ్నించారు.అన్ని కులాలను సమానంగా చూడకుండా వారి సమిజిక వర్గాల వారికే మంచి పదవులు ఇస్తున్నారని అన్నారు.పవర్ లేని పదవులు ఇతర సామాజిక వర్గ ప్రజలకు కట్టబెడుతున్నారన్నారు.టిడిపి లో తిరుమల చైర్మెన్ పదవి ఎవరికీ ఇచ్చారు,ఇప్పుడు ఎవరికి ఇచ్చారో తెలుసన్నారు.శిల్పా మోహన్ రెడ్డి తెలివి లేకుండా ఇండియా పాకిస్థాన్ అని సంబోధిస్తూ ఆంధ్రప్రదేశ్ మైనార్టీలు పాకిస్థాన్ లాస్ ముద్ర వేయడం తగదన్నారు.శిల్పా సోదరులు మైనార్టీ ఓట్లతో గెలిచి మత విభేదాలు సృష్టిస్తున్నారని మంచి పద్దతి కాదన్నారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పాకిస్తానియుడుగా కనిపిస్తున్నాడా మీకుఅని ప్రశ్నించారు.? ఆడదామా ఆంధ్ర కార్యక్రమంలో మీ జగనన్న ఇచ్చిన బ్యాట్లు విరిగి నలుగురు ఎమ్మెల్సీ,ముగ్గురు ఎమ్మెల్యేలు వికెట్లు విరిగి పడ్డా యన్నారు.మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ మాట్లాడుతూ.. శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలు మంచి పద్దతి కాదన్నారు.రాజకీయాలు హుందాగా చేయాలని మత ఘర్షణ లని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సబబు కాదన్నారు.సాధికారిక యాత్ర అంటే అర్థం తెలియదు,బడ్జెట్ అంటే తెలియదు కేవలం జగన్ భజన తప్ప ఏమి తెలియదు అన్నారు.ప్రజల ఆర్థిక పరిపుష్టి పై మాట్లాడండి,డబ్బు,ఫ్యాక్షన్ ఎవరికి మంచిది కాదని హితబోధ చేశారు

# నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం.

**-అధికారులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

**-జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది**







ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 01:
2024 నూతన సంవత్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు.

ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని... సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టరేట్ రెవిన్యూ సిబ్బంది ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేకు ను కలెక్టర్ కట్ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, ప్రజలు మెచ్చే రీతిలో సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే జెసి ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గారిని కలిసి రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# తన్నీరు హరీష్ రావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొలన్ బాల్ రెడ్డి

బొల్లారం)
మాజీ జడ్పీటీసీ బొల్లారం కొలన్ బాల్ రెడ్డి మునిసిపల్ కౌన్సిల్లర్లు కలిసి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో బీరప్ప ,రత్నం సాయి కిరణ్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ యూత్ ప్రసిడెంట్ శ్రీకాంత్ .బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సర వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి**

బొల్లారం)
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీలోని "క్రీస్తు పునరుత్థాన శక్తి ప్రార్థనా మందిరం మరియు"న్యూ బేతెస్తా ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సరం 2024 వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయా ప్రార్దన మందిరాల సభ్యులు వారిని శాలువా కప్పి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని పరలోక ప్రభువు యేసుక్రీస్తును ప్రార్ధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్,శంకర్ బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవికుమార్ తూపల్లి రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మోజేష్ మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.



# టిడిపి నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 01: ప్రజా నాయకుడు టిడిపి సీనియర్ నాయకులు న్యాయవాది తులసి రెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా టిడిపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

